31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 28 నవంబర్ 2025 పేజీలు : 8

## ర్యాగింగ్ చట్ట రీత్యా నేరం

◆ర్యాగింగ్ భవిష్యత్తు నాశనం అవుతుంది

◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 27 :** గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని, ఉత్తమ డాక్టర్లుగా ఎదిగి జిల్లా వైద్య కళాశాలకు మంచి పేరు తీసుకు రావాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. గురువారం జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు ర్యాగింగ్, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరి ణామాలపై 2లో

## మావోయిస్ట్ సి, సిలో...

### నిన్నటి వరకు గణపతి, తిరుపతే

### కేంద్ర కమిటీలో వికాస్.. స్పెషల్ జోనల్ కమిటీలో బత్తుల కాశీరాం

# ఇద్దరుకాదు.. నలుగురు!









**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 27 :** దేశంలోని మావోయిస్ట్ ప్రాబల్యం అధికంగా ఉన్నా బస్తర్, ఛత్తీస్గఢ్ సహా ఇతర రాష్ట్రాలలో తలపెట్టిన ఆపరేషన్ కగార్ దెబ్బతో రాష్ట్రం నుండి అడివి బాట పట్టిన మావోయిస్టు సీనియర్లు, జూనియర్లు లొంగిపోతున్నా నేపథ్యంలో కొన్ని ఆసక్తి కార విషయాలు వెలుగులోకి వస్తూన్నాయి. దశబ్దాలుగా అదృశ్యమైన పలువురు ఉద్యమం లో కొందరు పోలీస్ శాఖ దగ్గర కుడా వారి సమాచారం లేకుండే విధంగా నెలకొనగ, కొందరి జాడలు బయటకు రావడం మొదలయ్యాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 1983 తర్వాత అప్పటి పోలీస్ నిర్బంధంలో అడవిబాట పట్టినట్టు లెక్కల్లో ఉన్న వారిలో చాలామందికి -2లో

## ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు

◆ఎన్నికల ప్రవర్తనా నియమావళి కచ్చితంగా అమలు చేయాలి

◆కలెక్టర్ బి. సత్యప్రసాద్



**చురకలు ప్రతినిధి కోరుట్ల, నవంబర్ 27 :** జిల్లాలో తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కావడంతో, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ కోరుట్ల డివిజన్‌లోని మేడిపల్లి మండల కేంద్రం, కొండాపూర్, కల్వకోట, కట్లకుంట గ్రామాలు, కోరుట్ల మండలంలోని మోహన్‌రావుపేట పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.సందర్శన సందర్భంగా గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం రిజర్వేషన్ల వివరాలు నోటీస్ బోర్డులపై సక్రమంగా ప్రదర్శించబడ్డాయా అనే అంశాన్ని ఆయన పరిశీలించారు.ఇప్పటి వరకు స్వీకరించిన నామినేషన్ల సంఖ్య, అభ్యర్థులు తీసుకున్న నామినేషన్ ఫారాల వివరాలను సంబంధిత అధికారుల వద్ద కలెక్టర్ తెలుసు కున్నారు.నామినేషన్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,ఫారాలు తీసుకున్న అభ్యర్థుల పేర్లను తప్పని సరిగా రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆయన సూచించారు.దాఖలైన నామినేషన్ల వివరాలను సకాలంలో జిల్లా కేంద్రానికి పంపాలని ఆదేశించారు.నామినేషన్ స్వీకరణ, రికార్డు నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, అభ్యర్థులకు అందిస్తున్న సౌకర్యాలపై కలెక్టర్ పలు మార్గదర్శకాలు ఇచ్చారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఉన్న హెల్ప్ డెస్క్‌లు, పోలీస్ బందోబస్తు, సిబ్బంది అందుబాటు వంటి అంశాలను కూడా ఆయన సమీక్షించారు.నోటీస్ బోర్డులపై అతికించిన నోటిఫికేషన్ పత్రాలను పరిశీలిస్తూ,ప్రభుత్వ సిబ్బంది అభ్యర్థులకు పూర్తి 2లో

## అల్ఫోర్స్‌లో ఫుడ్ ఫెస్టివల్




**చురకలు విలేకరి, మల్యాల, నవంబర్ 27 :** చక్కటి ఆహారం తీసుకోవడం వలన విద్యార్థులకు జ్ఞాపక శక్తి పెరుగుతుందని, విజయం పట్ల విశ్వాసం వస్తుందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం మల్యాల క్రాస్ రోడ్డులోని అల్ఫోర్స్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చక్కటి ఆహారపు అలవాట్ల గురించి తెలియ జేయాలని, పాఠ్యాంశ ప్రణాళికలో భాగంగా ఉపాధ్యాయులు అందరూ విధిగా తప్పనిసరిగా విద్యార్థులకు చక్కటి ఆహారపు అలవాట్ల గురించి ప్రదర్శనలు నిర్వహించాలన్నారు. ఆహారపు అలవాట్ల వల్ల కలిగే ఉపయోగాలను సైతం విద్యార్థులకు స్పష్టంగా తెలియజేయా లన్నారు. నేటి కాలంలో విద్యార్థులకు అవగాహన లేకపోవడం వలన జంక్ ఫుడ్ కు అలవాటు పడుతున్నారని, దాని వలన వారు అనారోగ్యానికి గురవుతున్నారని విచారం వ్యక్తం చేశారు.తప్పనిసరిగా విద్యార్థులందరూ పండ్లను తినాలని, పండ్ల రసాలను సైతం తాగాలని తద్వారా వారికి నిరోధక శక్తి పెరగ డమే కాకుండా ఆరోగ్యంగా ఉంటార న్నారు.ఫుడ్ ఫెస్టివల్ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని విద్యార్థులు వివిధ రకాల పండ్ల లాంటి వస్తువులతో చాలా చక్కగా అలంకరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు చేసినటువంటి ఐయామ్ నాట్ జంక్ ఫుడ్, బి హెల్తీ ఫుడ్ నాటికలు ఆసక్తిని పెంపొందిం చాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## టీజీఎంఎస్ కుమ్మరిపల్లె విద్యార్థుల ప్రతిభ



**చురకలు, విలేఖరి,వెల్గటూర్,నవంబర్ 27 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లె ఆదర్శ పాఠశాల 10 తరగతి విద్యార్థులు పి, వైష్ణవి, సృజనలు ఇంగ్లీషు ఒలంపియాడ్ టెస్ట్ సీనియర్ విభాగం లో మండల్ లెవెల్లో మొదటి స్థానంలో జూనియర్ విభాగంలో ఎం సిద్దూ మొదటి స్థానం సాధించి ప్రతిభ చాటారు.మండలస్థాయిలోమొదటిస్థానం సాధించడం పట్ల ప్రిన్సిపల్ కృష్ణప్రసాద్ పాఠశాల సిబ్బంది విద్యార్థులనుఅభినందించారు.ఆంగ్ల ఉపన్యాసం ,వ్యాస రచన లో ఉత్తమ ప్రదర్శన చూపడం పట్ల తల్లి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.గతంలో 600 మంది విద్యార్థులు ఉన్న ఆదర్శ పాఠశాలలో ప్రస్తుతం 740కు చేరడానికి ఉపాధ్యాయులు అంకిత బావంతో విద్యాబోధన చేయడమే కారణమని పలువురు అధికారులు ప్రశంసించారు.

## రక్తదానం చేసిన రాజు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 27 :** కమాన్‌పూర్ మండలం సిద్దిపల్లె చెందిన బత్తుల రాజు రక్తదానం చేశారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం సికింద్రాబాద్‌లోని బోయిన్పల్లి ఇండియన్ నేవీ కార్యాలయంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం నాయకులు, గోదావరిఖని నివాసి సీనియర్ ఫోటోగ్రాఫర్ బత్తుల రాజు 29వ సారి రక్తదానం చేసి శభాష్ అనిపించుకున్నారు.ఈ సందర్భంగా మెడికల్ క్యాంప్ నిర్వాహకులు రాజు ను అభినందించి సర్టిఫికెట్ అందజేశారు.

# కరీంనగర్ గ్రామ పంచాయతీ ఎన్నికలు

**-తొలి విడత నామినేషన్ ప్రక్రియ ప్రారంభం**

**-సీపీ గౌష్ ఆలం పర్యవేక్షణలో పటిష్ట బందోబస్తు**

**చురకలు క్రైమ్ ప్రతినిధి,కరీంనగర్ , నవంబర్ 27 :** కరీంనగర్ జిల్లాలో మూడు దశల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా, మొదటి విడత ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది.ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా,నిష్పక్షపాతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు.

**నామినేషన్ కేంద్రాల వద్ద బందోబస్తు**

మొదటి విడతలో చొప్పదండి, రామడుగు,గంగాధర,కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ (05) మండలాల్లో నామినేషన్ల స్వీకరణ జరుగుతోంది. దీనికోసం జిల్లావ్యాప్తంగా 33 నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయగా,వాటి వద్ద ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ పేర్కొన్నారు. సీపీ గౌష్ ఆలం ఈ కేంద్రాల్లో పలు చోట్ల భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు.

**సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల సందర్శన**

అంతేకాకుండా, పలు గ్రామాల్లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను స్థానిక పోలీసు అధికారులతో కలిసి సీపీ గురువారంనాడు సందర్శించారు. ఎన్నికలు సజావుగా సాగేలా ఈ కేంద్రాల వద్ద పోలింగ్ రోజు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

**ఎన్నికల నియమావళి అమలు, బైండోవర్ చర్యలు**

ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చినందున శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు చేపడుతున్నట్లు సీపీ తెలిపారు. ఇందులో భాగంగా,గతంలో నేర చరిత్ర ఉన్న ఎన్నికల నేరస్థులను బైండోవర్ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతం గా ఎన్నికలు సజావుగా సాగేందుకు అవసరమైన అన్నీ చర్యలు చేపడతామని ,ప్రజలు పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయకుమార్,చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్,ఎస్సైలు రామడుగు (రాజు),గంగాధర (వంశీకృష్ణ),చొప్పదండి (నరేష్ రెడ్డి) తో ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ర్యాగింగ్ చట్ట రీత్యా నేరం

**మొదటి పేజీ తరువాయి...** అవగాహన సదస్సును పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ హాజరై విద్యార్థులకు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్ వంటి చట్టవిరుద్ధ చర్యలకు ఎట్టి పరిస్థితుల్లోనూ పాల్పడకూడదని, అలాంటి ఘటనలు జరిగితే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. స్నేహపూర్వక వాతావరణంలో చదువుకోవాలని,సీనియర్లు జూనియర్లను ప్రోత్సహించి మార్గనిర్దేశనం చేయాలని, భయపెట్టడం వంటి చర్యలు చేయకూదని అన్నారు.ర్యాగింగ్ వల్ల బాధితుల మానసిక స్థితిపై తీవ్ర ప్రభావం పడుతుందని,గతంలో ర్యాగింగ్ కారణంగా అనేక మంది విద్యార్థులు తమ భవిష్యత్తును కోలొయిన సంఘటనలు ఉన్నాయని గుర్తుచేశారు.ర్యాగింగ్ నిరోధక చట్టం ప్రకారం ర్యాగింగ్‌లో పాల్గొనే విద్యార్థులపై క్రిమినల్ కేసులు, జైలుశిక్ష,కాలేజీ నుండి బహిష్కరణ, స్కాలర్షిప్ రద్దు,భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాల కోల్పోవడం వంటి తీవ్ర శిక్షలు ఉంటాయని ఎస్పీ వివరించారు. కళాశాల ప్రాంగణం సురక్షితంగా ఉండేందుకు ప్రతి విద్యార్థి సహకరించాలని,ర్యాగింగ్‌ను పూర్తిగా నిర్మూలించేందుకు అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. ఎవరైనా ర్యాగింగ్ బాధితులుగా మారితే 100 నంబరక్కు లేదా సమీప పోలీస్ స్టేషనక్కు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా కళాశాలలో యాంటీ - ర్యాగింగ్ కమిటీలను బలపరచాలని అధ్యాపకులకు సూచించారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తాయని, ఇటు వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్పీ సూచించారు. మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం అందించినా పోలీస్ శాఖ వెంటనే చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అనంతరం ఎస్పీ అశోక్ కుమార్ యాంటీ ర్యాగింగ్ పోస్టర్లను ఆవిష్కరించి, విద్యార్థులతో యాంటీ-ర్యాగింగ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, కళాశాల ప్రిన్సిపల్ సునీల్ కుమార్, హెచ్ఓడి కాద్రి, అధ్యాపకులు, 200 నుండి విద్యార్థులు పాల్గొన్నారు.

# మావోయిస్ట్ సి, సిలో ఇద్దరు కాదు....

మొదటి పేజీ తరువాయి..తెలిసిన జగిత్యాల జిల్లా నుండి గణపతి, తిరుపతి గురించి తెలుసు. వీరు కాకుండా జగిత్యాల జిల్లాలో మరో ఇద్దరు కూడా అగ్ర నేతలు ఉన్నారని తెలుస్తోంది. అయితే ఇప్పుడు నలుగురు ముఖ్యనేతలున్నట్టు సమాచారం రావడంతో ఆశ్చర్య పోతున్నారు. వారిలో బత్తుల కాశీరాం అలియాస్ అనంత్ టెక్నికల్ కమిటీ లో రాష్ట్ర కమిటీ లో ఉన్నారు. జగిత్యాల జిల్లా కు చెందిన వికాస్ అనే సభ్యుడు జార?ండ్ బాధ్యత లు చుస్తూ కేంద్ర కమిటీ లో ఉన్నాడు. ఆనాటి పీపుల్స్ వార్, ఆ తర్వాత మావొయిస్ట్ పార్టీ గా మారిన చరిత్ర లో అరుదైన సంఘటన ఇది,జగిత్యాల జిల్లా నుండి వికాస్ తండ్రి సాయిలు 1980 లో మిలిటెంట్ గా పార్టీలోకి వెళ్లి అక్కడి పెళ్లి చేసుకున్నారు. అయితే ఆయన కొడుకును కని అడవిలో పెంచిన కొడుకును పార్టీకి అప్పగించి వెళ్లిపోయి అనారోగ్య కారణాలతో లొంగిపోయి అతర్వాత మరణించాడు. ఆ తర్వాత సాయిలు కొడుకు ఎదిగి పార్టీలో కీలక బాధ్యతలు చేపట్టాడు. ఇలా కేంద్ర కమిటీలో లో ఉన్న అతని గురించి ఆశ్చర్యంగా వెలుగులోకి వచ్చింది. ఇకపోతే మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, చత్తీస్ ఘడ్ (ఎంఎంసి) నుండి లేఖ రావడంతో అనంత్ పేరు గూర్చి ఆరా తీయగా అతడు బత్తుల కాశీరాం అలియాస్ అనంత్ గా వినవచ్చింది. బత్తుల కాశీరామ్ స్వంత గ్రామం సింగరావుపేట, రాయికల్ మండలం గతంలో కాశీరామ్ రాయికల్ మండంలోని ఉప్పుమాడిగే గ్రామానికి చెందిన రాజేశ్వర్ రావు అనే భూస్వామిని హతమార్చిన సంఘటన తో పాటు పలు కేసుల్లో నిందుతుడు, ప్రస్తుతం భూపాలపల్లి అదనపు ఎస్పీ గా పని చేస్తున్న నరేష్ కుమార్ గతంలో రాయకల్ ఎస్ఐ గా పనిచేసిన సమయంలో అతని బొంగుబాటు కోసం ప్రయత్నం చేశారు. అతర్వాత బత్తుల కాశీరామ్ ఆదిలాబాద్ జిల్లా దళాల్లో పని చేసి మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోని వివిధ కమీటీల్లో పనిచేసినట్లు తెలిసింది.ప్రస్తుతం మూడు రాష్ట్రాల జోనల్ కమిటీ బాద్యుడు గా పని చేస్తున్నట్లు తెలుస్తుంది.

అదృశ్యమైన పదిమంది........

ఇది కాకుండా చాలా కాలంగా ఉమ్మడి జిల్లాలో ఎదురు చూస్తున్న ఆ పది మంది అన్నల గూర్చి వింటే చాలు గుండె బరువెక్కుతుంది. పాసం ఆ పది మంది ప్రాణాలతో ఉన్నది ముమ్మాటికి అబద్దమే. మావోయిస్ట్ పార్టీలో చేరిన వారిలో పలువురు నేతలు లొంగిపోతున్నారు. బీజేపీ సర్కార్ తలపెట్టిన ఆపరేషన్ కూర్ లో ఖతం చేయబడుతున్నారు. ఆ పది మంది ఏ లెక్కల్లో కూడా లేరు. అగ్రనేతలు చెప్పారు కాబట్టి ఇక వారు తిరిగి రాని లోకాలకు వెళ్లిపోయారు. ఇంత కాలం వరకు ప్రభుత్వం ఆ అన్నలపై రివార్డు కూడా ప్రకటించింది. వారు ఎవరో.. వారు ఏమయ్యారు... వారేవరో చూద్దాం. ఉమ్మడి జిల్లాలో నుండి మాయమైన వారు.. మంథని మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి స్వయానా బావ మరిది గంకిడి సత్యనారాయణ రెడ్డి పెద్దపల్లిలో ఐటిఐ తర్వాత వరంగల్ జిల్లాలో పై చదువుల కోసం వెళ్లిపోయారు. ఐతే గంకిడి సత్యన్న పార్టీలో చేరారని, ఆయన రాష్ట్ర లేదా కేంద్ర కమిటీలో సభ్యుడిగా ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. ఆ పార్టీ నుంచి వచ్చిన ఓ ముఖ్య నాయకుడు అసలు గంకెడి సత్యనారాయణ రెడ్డి ఏ కమిటీ లో లేదు.. పార్టీలోకి రాలేదన్నారు. ఇంకా ఆలేటి రామ లచ్చులు, పాలితం 1983 లో యుజిలో ఉన్నారు. ఇది పోలీస్ స్టేషన్ రికార్డ్. 65 ఏళ్ల వయస్సున్న రామ లచ్చులు గూర్చి చెప్పారు. అలాంటి వాళ్ళు కూడా చూడ లేదు అని అన్నారు. అంటే రామలచ్చులును ఎవరు చంపారు మాయం చేసారు. మరో విద్యార్థి నాయకుడు ధాతు అశోక్ వరంగల్ జిల్లా స్టూడెంటుగా పార్టీలో చేరాడు. ఇప్పుడు అశోక్ వయస్సు 42, డిగ్రీ చదువుతున్న కొడుకు ఎక్కడ ఉన్నాడో చెప్పమంటూ పెద్దపల్లి పోలీసులు అనేక సార్లు అశోక్ తల్లిదండ్రులను చిత్రహింసలకు గురి చేశారు. పాపం ఎక్కడ బతికి లేడని తేలి పోయింది. హుజూరాబాద్ కు చెందిన మాజీ దళపతి పంజాల వెంకట్ నారాయణ అదృశ్యం వీడలేదు. ఎందరో నాయకులు లొంగిపోతే ఆయన మాత్రం జాడలేరు. 1983 నుంచి ఇప్పటివరకు జాడలేని కాసులపల్లి కి చెందిన అలువాల ప్రభాకరరెడ్డి ఎల్లవరం దళం లో డిప్యూటీ కమాండర్ స్థాయి నుంచి పని చేస్తూ మాయం అయ్యాడు. జూలపల్లి మండలంలో వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన దీకొండ శంకరయ్య రాడికల్ యువ సంఘంలో చేరాడు. తీవ్ర నిర్భంద పరిస్థితుల నేపథ్యంలో శంకరయ్య మాయం కావడంతో ఆయన 1984 లో యుజీ అయినట్టు ప్రచారం జరిగింది. అయితే తీరా చూస్తే శంకరయ్య పార్టీలో లేనే లేరని అంటున్నారు. అలాగే గోదావరిఖని నుంచి మాయమైన తాళ్లపల్లి తిరుపతి 1990 లో సికాస లో పనిచేస్తూ కనపడకుండా పోయాడు. కోరుట్లకు చెందిన బెజ్జారపు కిషన్, మెకానిక్ 1985 లో అడవి బాట పట్టారంటూ.. ఈపాటికి ఆయన మావోయిస్టు టాప్ లిస్టులో సీసీ స్థాయి లో ఉంటారని అందరూ ఊహించారు. అప్పట్లో కిషన్ ఆర్ ఎస్ యు తో సంబంధాలు కలిగి ఉన్నాడు. దీంతో పార్టీలోకి వెళ్లారని ప్రచారం కావడంతో భార్య పిల్లలు కిషన్ రాకకోసం ఎదురు చూస్తున్నారు. ఈ మధ్య కాలంలో అనేక సార్లు పత్రికల ద్వారా లొంగిపొమ్మంటూ భార్య విన్నవించారు. కానీ కిషన్ మాత్రం పార్టీలో లేరని ముఖ్యులు చెబుతున్నారు. ఒరిస్సాలో విశ్వనాథ్ పేరుతో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామానికి చెందిన తుమ్మల శ్రీనివాస్ ఉన్నట్లు తెలియగా, ఆయన 1998లో డిగ్రీ విద్యాభ్యాసం సిద్దిపేటలో పూర్తి చేశాడు. ఆయన 1998 మే నుండి జాడ లేదని, పోలీసులు 2011లో శ్రీనివాస్ జనశక్తి ఒరిస్సా రాష్ట్ర కమిటీలో ఆజ్ఞాతం లో ఉన్నట్లు పలుమార్లు వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కాగా అతడు జనశక్తిలో లేడని జనశక్తి క్యాడర్ పేర్కొన్నారు. కాగా శ్రీనివాస్ విశ్వనాథ్ పేరుతో ఇతర రాష్ట్రాల్లో మావొయిస్ట్ పార్టీలో ఉన్నట్లు వార్తలు రావడంతో అతని సోదరుడుమధుసూదన్, శ్రీనివాస్ కోసం ఎదురు చూస్తున్నారు. వీరందరూ ఏమయ్యారో తెలియని విషయం కాదు. అప్పట్లో అంటే 1985 తర్వాత పోలీసులు మిలిటెంట్లును చంపి మృతదేహాలను బయటకు ఇవ్వలేదు. నక్సల్స్ అణిచివేతలో పాల్గొన్న పోలీస్ అధికారులు కఠినంగా వ్యవహరించారు. పోలీసు ఏజెంట్ల టీమ్ నల్లదండు ముఠా కూడా మిలిటెంట్లను చంపారు. యువకులను చంపి కనీసం ఫోటోలు కూడా రిపోర్టర్లకు ఇవ్వలేదు. పాపం వారు అలా ఆ జాబితాలో ఉన్న వారే కావచ్చు. వారి బంధువులు ఇంకా పార్టీలో ఉన్నారని ఎదురు చూస్తున్నారు. లొంగిపోతున్న వారి లెక్కల్లో కూడా లేరు. వారు ఏ విధంగా చూసినా ఏ లెక్కల్లో లేరు ఇది నిజం.. స్వయంగా ఆపార్టీ నేతలు మల్లోజుల వేణు గోపాల్ రావు, తక్కళ్లపల్లి వాసుదేవరావు లాంటి వారు చెబూతుందాతంతో వారి కుటుంబాల్లో తమ వారి కోసం ఆందోళన మొదలైంది.

## ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు

**మొదటి పేజీ తరువాయి...**

సహకారం అందించాలని సూచించారు . ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాల్సిన అవసరాన్ని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి సందేహాలు ఉన్నా ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు.తొలి విడత ఎన్నికలకు నామినేషన్లు నవంబర్ 27 నుండి 29 వరకు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించబడతాయని తెలిపారు. నవంబర్ 30న నామినేషన్ల పరిశీలన జరగనుంది. డిసెంబర్ 3వరకు ఉపసంహరణ గడువు ఉంటుందని చెప్పారు.మొదటి విడతలో 7 మండలాలలోని 122 గ్రామాలు, 1172 వార్డుల్లో డిసెంబర్ 11న ఉదయం 7 నుండి మధ్యాహ్నం 1 వరకు పోలింగ్ నిర్వహించి, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తామని కలెక్టర్ వెల్లడించారు.కోరుట్ల ఎమ్మార్వో కృష్ణ చైతన్య, ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాముల మనోభావాలు దెబ్బతీయవద్దు

**చురకలు విలేకరి, మెట్ పల్లి, నవంబర్ 27 :** అయ్యప్ప స్వాముల మనోభావాలు దెబ్బతియవద్దని కోరుతూ మెట్ పల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయ కమిటి,అఖిల భారత అయ్యప్ప స్వామి సేవసమితి ఆధ్వర్యం లో గురువారం అయ్యప్ప ఆలయం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి మెట్‌పల్లి ఆర్డీఓ శ్రీనివాస్ కు వినతి పత్రం సమర్పించారు. హిందువులు ఆరాధ్యంగా నమ్మే అయ్యప్ప స్వామి దీక్షను పోలీసు ఉన్నతాధికారి తెలంగాణ డిజిపి అయ్యప్ప దీక్ష సెలవుపెట్టి తీసుకోవాలని అనడం,పోలీసులు సైతం అయ్యప్ప స్వామి దీక్షను తీసుకుంటే వారికీ శాఖ



పరమైన చర్యలు తీసుకోవడం నిరసిస్తూ హైదరాబాద్ పట్టణంలోని డీజీపీ కార్యాలయాన్ని అయ్యప్ప సేవాసమితి పిలుపు మేరకు డిజిపి కార్యాలయం ముట్టడించిన అయ్యప్పలను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మెట్పల్లి లో ఆర్డీవో కార్యాలయం ముందు స్వాములు భజన నిర్వహించి ఆర్డీవో శ్రీనివాస్ కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం స్వాములు మాట్లాడుతూ హిందువులు పూజించే అయ్యప్ప స్వామి భక్తుల యొక్క మనోభావాలను దెబ్బతీసేలా అధికారులు చేపట్టిన చర్యలు తీసుకోవాలని, వెంటనే సర్కులర్ తొలగించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆలయకమిటి కార్యనిర్వహణ అధ్యక్షుడు గంగుల వివేక్, అలయకమిటి అధ్యక్షుడు దోమ్మటి ప్రవీణ్, అలయకమిటి ఉపాధ్యక్షుడు అంకతి భరత్ కుమార్, కోశాధికారి బండారి మారుతి, అవుట్ల లక్ష్మణ్, బసెట్టి హరీష్, మర్రి నర్సయ్య, జిందం శ్రీనివాస్, నారోజి కిరణ్, సౌడల సంజీవ్ అరె రమేష్, బండి మణిదీఫ్ గౌడ్, సాయి, బోడ్ల అనంద్, చింతల శ్రీకర్ గౌడ్, పడిగెల నరేంధర్, కోటగిరి తిరుమల్, పుప్పాల రాజేష్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటించాలి

## -మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (27) :** ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటించాలని,ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని జగిత్యాల జిల్లా మెట్ పల్లి ఆర్డిఓ శ్రీనివాస్ అన్నారు.గురు వారం తొలివిడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైన నేపథ్యంలో ఇబ్రహిం పట్నం మండలం లోని తిమ్మపూర్, వేములకుర్తి, ఇబ్రహింపట్నం, ఇబ్రహింపట్నం ఐకెపి,వర్షకోండ క్లస్టర్ లను పరిశీలించారు.ఈసందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని,ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలు చేయాలన్నారు.గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం రిజర్వేషన్ల వివరాలు నోటీస్ బోర్డుపై సక్రమంగా ప్రదర్శించబడ్డల న్నారు.ప్రస్తుతం వరకు ఎన్ని నామినేషన్లు స్వీకరించబడ్డాయి, అలాగే నామినేషన్ల ఫార్మ్స్ ఎంతమంది అభ్యర్థులు తీసుకున్నారనే వివరాలను సంబంధిత అధికారుల నుంచి ఆర్డీవో



అడిగి తెలుసుకున్నారు.ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని,నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు.దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు.నామినేషన్ స్వీకరణ,రికార్డు నిర్వహణ,భద్రతా ఏర్పాట్లు, అభ్యర్థులకు అందిస్తున్న సౌకర్యాలపై ఆయన పలు సూచనలు అందించారు.నామినేషన్ ప్రక్రియ చట్టబద్ధంగా,ఎవరికీ ఇబ్బందులు లేకుండా పూర్తయ్యేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. హెల్ప్ డెస్క్,పోలీస్ బందోబస్తు మరియు తదితర అంశాలను పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు.నోటీసు బోర్డులపై అతికించిన నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేశారు.ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు.ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు.నవంబర్ 27 నుంచి నవంబర్ 29 వరకు తొలి విడత ఎన్నికల ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5వరకు నామినేషన్ పత్రాలు సమర్పించవచ్చని తెలిపారు. నవంబర్ 30 రోజున వీటి పరిశీలన ఉంటుందని తెలిపారు.డిసెంబర్ 3 వరకు ఉపసంహరణ గడువు ఉంటుందన్నారు.డిసెంబర్ 11న ఉదయం 7నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరగనుందని అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు.ఈ పరిశీలనలో తహశీల్దార్ వరప్రసాద్,ఎంపీడీవో గణేష్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ప్రారంభమైన నామినేషన్ల దాఖలు

## -సర్పంచ్ స్థానాలకు 5, వార్డు స్థానాలకు ఒక నామినేషన్

## -నామినేషన్ క్లస్టర్‌ను పరిశీలించిన అదనపు కలెక్టర్

**చురకలు విలేకరి,మల్లాపూర్, నవంబర్ 27 :**

మల్లాపూర్ మండలంలో గురువారం స్థానిక సంస్థల ఎన్నికల్లో



భాగంగా నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది.ఈ సందర్భంగా మండలంలోని 23 గ్రామాలకు 5 నామినేషన్లు,220 వార్డు సభ్యులకు గాను కేవలం ఒకే ఒక్క నామినేషన్ ముత్యంపేట 1వ వార్డు నుంచి నామినేషన్ వచ్చినట్లు ఎన్నికల ప్రత్యేకాధికారి తెలిపారు.కాగా మండలంలో 7 క్లస్టర్లుగా విభజించి నామినేషన్ల ప్రక్రియను కొనసాగిస్తుండ గా తొలి రోజు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజాగౌడ్ గొర్రెపల్లి, సాతారం, మల్లాపూర్, మొగిలిపేట, రాఘవపేట, కుస్తాపూర్, కొత్త దాంరాజ్ పల్లి క్లస్టర్లను పరిశీలించి కేంద్ర ఆవరణలో నోటీసు బోర్డులోని వివరాలను పరిశీలించి పలు సూచనలిచ్చారు. ఈ మేరకు నామినేషన్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తును ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్, ఎంపిడిఓ శ్రీకాంత్, ఎంపీవో జగదీశ్వర్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నివారణకు కృషి చేయాలి

## -జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్




**చురకలు విలేకరి,మల్యాల,నవంబర్ 27 :** క్షయ వ్యాధి నివారణకు కృషి చేయాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ చాంపియన్లకు క్షయ వ్యాధి నిర్మూలనలో తోడ్పాటు అందించడానికి స్వచ్ఛంద సంస్థ సహకారంతో శిక్షణ శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయ మహమ్మారి వలన ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని,అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో క్షయ వ్యాధి మందులు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని,సరియైన పద్ధతిలో మందులు వాడితే ప్రాణాపాయం నుంచి కాపాడుకోవచ్చని తెలిపారు.గతంలో చికిత్స తీసుకొని నయమైనటు వంటి పేషెంట్లను టీబీ ఛాంపియన్స్‌గా గుర్తించి వారినీ క్షయ నిర్మూలనలో భాగస్వాములను చేయడమే ఈ ట్రెనింగ్ యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్ శ్రీనివాస్,డాక్టర్ మౌనిక,స్వచ్ఛంద సంస్థ సభ్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈఎల్‌టిఎ జిల్లాస్థాయి పోటీలకు ఎన్నికైన మోడల్ స్కూల్ విద్యార్థులు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (27) :** ఇంగ్లీషు లాంగ్ వేజ్ టిచర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇబ్రహీంపట్నం మండల సాయి పోటీలలో సీనియర్ విభాగం గడ్డమీద వైష్ణవి(ఒలంపియాడ్)సల్కమ్ కీర్తి (ఉపన్యాసం) జూనియర్ విభాగంలో పాంద్రవీశం మిట్టూర్తి(ఉపన్యాసం) శ్రీనిధి(ఒలంపియాడ్) ఎన్నికైనట్లు ప్రిన్సిపల్ ఇల్లెందుల ప్రభాకర్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఇంగ్లీష్ టీచర్స్ శ్రీనివాస్,గంగాధర్,భూమ సాహెబ్, టీచర్స్ మహేష్ ,రాజేందర్, స్వర్ణలత,ఉజ్వలలు విధ్యర్డులను అభినందించారు. ఎంపికైన విధ్యర్డులు డిసెంబర్ లో జగిత్యాల జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు.

# ధాన్యం ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకోవాలి




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (27) :** వరిదాన్యం దిగుమతి నీ వెంటది వెంటనే చేసుకోవలని ఇబ్రహింపట్నం తహశీల్దార్ వరప్రసాద్ అన్నారు.గురువారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోధూర్ గ్రామంలోని రాజరాజేశ్వర రైస్ మిల్‌ను తనిఖీ చేశారు.ఈసందర్భంగా వరి దాన్యం 8లారీలు దిగుమతి చేయించారు.ఓపిఎంఎస్ క్లియర్ చేసేటకు రైస్ మిల్లర్ యజమానికి ఆదేశించారు.ఇక్కడ ఆర్ ఐ రమేష్, మిల్ నిర్వాహకులు పోతని గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన నామినేషన్ల దాఖలు

**-సర్పంచ్ స్థానాలకు 5, వార్డు స్థానాలకు ఒక నామినేషన్**
**-నామినేషన్ క్లస్టర్‌ను పరిశీలించిన అదనపు కలెక్టర్**



**చురకలు విలేకరి,మల్లాపూర్, నవంబర్ 27 :** మల్లాపూర్ మండలంలో గురువారం స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ప్రక్రియ ప్రారంభ మైంది. ఈ సందర్భంగా మండలంలోని 23 గ్రామాలకు 5 నామినేషన్లు, 220 వార్డు సభ్యులకు గాను కేవలం ఒకే ఒక్క నామినేషన్ ముత్యంపేట 1వ వార్డు నుంచి నామినేషన్ వచ్చినట్లు ఎన్నికల ప్రత్యేకాధికారి తెలిపారు. కాగా మండలంలో 7 క్లస్టర్లుగా విభజించి నామినేషన్ల ప్రక్రియను కొనసాగిస్తుం డగా తొలి రోజు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజాగౌడ్ గొర్రెపల్లి, సాతారం, మల్లాపూర్, మొగిలిపేట, రాఘవపేట, కుస్తాపూర్, కొత్త దాంరాజ్ పల్లి క్లస్టర్లను పరిశీలించి కేంద్ర ఆవరణలో నోటీసు బోర్డులోని వివరాలను పరిశీలించి పలు సూచనలిచ్చారు. ఈ మేరకు నామినేషన్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తును ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్, ఎంపిడిఓ శ్రీకాంత్, ఎంపీవో జగదీశ్వర్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రను రవాణా చేస్తే కఠిన చర్యలు

**-ఆరు టిప్పర్లను పట్టుకున్న తహసీల్దార్**

**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 27 :**

గోదావరి నది నుండి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని ధర్మపురి తహసిల్దార్ ఎరుకొండ శ్రీనివాస్ హెచ్చరించారు. మండలంలోని ఆరేపల్లి గ్రామం నుండి గోదావరిలో ఇసుక అక్రమంగా తరలిస్తున్నారని ఫిర్యాదు రావడంతో ధర్మపురి తహసీల్దార్ ఎదుకొండ శ్రీనివాస్ తమ సిబ్బంది బుధవారం రాత్రి ఆరెపల్లి గ్రామ శివారు నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ఆరు ఇసుక టిప్పర్లను పట్టుకున్నారు. గోదావరి నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ఆరు టిప్పర్లు టీఎస్ 03 యుఏ 6399, టీఎస్ 22టి 5242, ఏపి 31 టిహెచ్ 7320, ఏపి 15 పై 2618, టిజి 07 వి 9765, టిఎస్ 03 యూడి 2215




నెంబర్ గల టిప్పర్లను పట్టుకొని పోలీసులకు అప్పగించామని, ఈ టిప్పర్ల పై ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉన్నతాధికారుల సూచనల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తెలిపారు.

## తపస్ నూతన కార్యవర్గం ఎన్నిక



**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 27 :** బుగ్గారం మండల తపస్ శాఖ నూతన కార్యవర్గాన్ని గురువారం యశ్వంత్రవు పేట ఎంపిపిఎస్ పాఠశాలలో రాష్ట్ర కార్యదర్శి రోట్టె శ్రీనివాస్, జిల్లా కౌన్సిలర్ రఘునందన్ల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షునిగా బుర్ర కిషోర్, ప్రధాన కార్యదర్శిగా తిరునగరి ప్రకాష్లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు బుర్ర కిషోర్, ప్రధాన కార్యదర్శి ప్రకాష్లను ఉపాధ్యాయులు అభినందించారు.

## కిక్ బాక్సింగ్ పోటీల్లో విద్యార్థి ప్రతిభ




**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 27 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని విరూపాక్షి గార్డెన్లో నిర్వహించిన జిల్లాస్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థి బి. కనిష్క్ ప్రతిభ కనబర్చారు. గురువారం ప్రతిభ కనబర్చి ట్రోఫీ కైవసం చేసుకున్న కనిష్క్ ను పాఠశాల డీన్ రాందాస్, ప్రిన్సిపల్ అరుంధతిలు అభినందించారు. జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చిన కనిష్క్ సంగారెడ్డిలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వారు తెలిపారు.

## ర్యాలీలు తీసేవారు
# ముందస్తు అనుమతి తీసుకోవాలి



**-అంతర్గాం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 27 :** ఎన్నికల సమయంలో ఎవరైనా ర్యాలీలు తీసేవారు ముందస్తు అనుమతి తీసుకోవాలని అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ అన్నారు. అంతర్గాం మండల తహసిల్దార్ కార్యాలయంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి సందర్భంగా తీసు కోవాల్సిన తగు చర్యలు మరియు జాగ్రత్తల గురించి అంతర్గాం మండల తాసిల్దారు పోలీస్,రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఇందులో వివిధ శాఖలకు ఎం సి సి నియమావళి అమల్లో ఉన్నందున చేపట్టాల్సిన కార్యక్రమాలు మరియు సూచనలు అందించడం జరిగింది ఇందులో ముఖ్యంగా ఉద్యోగుల ప్రవర్తన, క్రమశిక్షణకు సంబంధించిన అంశాలు అలాగే మీటింగ్ ర్యాలీలు నిర్వహించు టకు ముందస్తు అనుమతి తీసుకోవాలని అలాగే ప్రభుత్వ ఆస్తులు కార్యాలయాలు కమ్యూనిటీ సంస్థలు అనగా గుడులు,చర్చిలు,మసీదులు వంటివి వ్యక్తిగత ప్రయోజనాలకు వాడకుండా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తూము రవీందర్, సిడిపిఓఅలేఖ్య పటేల్,నాయబ్ తహసిల్దార్ మల్యాల తిరుపతి,ఎంపీఓ వేణుమాధవ్,గిరధావర్లు శ్రీమాన్, రమేష్,హెచ్ సి శ్రీనివాస్ పంచాయతీ సెక్రెటరీ మరియు గ్రామ పాలన అధికారులు పాల్గొన్నారు .

## ఇబ్రహింపట్నం మండలంలో మొదటి రోజు 7 నామినేషన్‌లు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (27) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లో గురువారం మెదటి రోజు 07 నామినేషన్‌లను వేశారు. ఇబ్రహింపట్నం క్లస్టర్ ఎన్నికల అదికారి చిరమలుకమర్రి మురళి మెహన్,ఇబ్రహింపట్నం ఐకెపి క్లస్టర్ అమ్మకపెట్,కేశాపుర్, కోజన్ కోత్తుర్ లఎన్నికల అదికారి ఎనుగంటి నర్సయ్య,తిమ్మపుర్ క్లస్టర్ లో యామపుర్, తిమ్మపుర్ తండ, తిమ్మపుర్,గోదుర్ ఎన్నికల అదికారి జంగం గంగనర్సయ్య, వేములకుర్తి బర్దిపుర్ ములరాంపుర్,ఎర్దండి,వేములకుర్తి క్లస్టర్ ఎన్నికల అదికారి మనుపాటీ బన్న ఎనుగంటి నర్సయ్య,వర్షకోండ క్లస్టర్ లో కోమటికోండాపుర్, డబ్బ,ఎర్రాపుర్ ,వర్షకోండకు ఎన్నికల అదికారి నాగమణి,కోజన్ కోత్తుర్ సర్పంచ్ కు 1 నామినేషన్ ,వర్షకోండ కు సర్పంచ్ కు 1అమ్మకపేట్ సర్పంచ్ కు నామినేషన్ ను కాశిరెడ్డి బస్కర్ రెడ్డి, నామినేషన్,యామపుర్ కనుక నాగేష్1 నామినేషన్, తిమ్మపుర్ కట్ట మనోజ్, గోదుర్ 8 వార్డు కోటగిరి స్వప్న,5 హరిగెల నారయణ లు నామినేషన్ లు వేశారు.

## జిల్లాలో ప్రశాంతంగా నామినేషన్ల ప్రక్రియ

**-సర్పంచ్ స్థానాలకు 48, వార్డు మెంబర్ స్థానాలకు 33 నామినేషన్లు**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల,నవంబర్ 27 :** తొలి విడత గ్రామ పంచాయితీ ఎన్నికల్లో భాగంగా గురువారం జగిత్యాల జిల్లాలోని భీమారం, కథలాపూర్, కోరుట్ల, మెట్పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, కోరుట్ల మండలాల్లోని ఆయా గ్రామాల్లో అధికారులు నామినేషన్లను స్వీకరించారు. జిల్లాలో సర్పంచ్ స్థానాలకు 48, వార్డు మెంబర్ స్థానాలకు 33 నామినేషన్లు దాఖలయ్యాయి. సర్పంచ్ స్థానాలకు భీమారంలో 10,కథలాపూర్లో 13, కోరుట్లలో6, మెట్పల్లిలో8, ఇబ్రహీంపట్నంలో 5,మల్లాపూర్లో 6 నామినేషన్లు దాఖలు కాగా,వార్డు మెంబర్ స్థానాలకు భీమారంలో 11,కథలాపూర్లో 9, కోరుట్లలో 5,మెట్పల్లిలో 8,ఇబ్రహీంపట్నంలో 2,మల్లాపూర్లో 1 నామినేషన్ దాఖలైనట్లు అధికారులు వెల్లడించారు.

## విద్యార్థులకు ఐడీ కార్డుల పంపిణీ



**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 27 :** ధర్మపురి పట్టణంలోని న్యూ హరిజన వాడ అంగన్వాడీ(4) పూర్వ ప్రాథమిక పాఠశాల,ధర్మపురి విద్యార్థులకు విశ్రాంత ముండల విద్యాధికారి మ్యాన రాజయ్య రాధ దంపతులు ఐడి కార్డ్సు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దాత మ్యాన రాజయ్య, అంగన్వాడి టీచర్ మాధవి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కనక తార, బుగ్గారపు హరీష్, రొట్టె సరిత, మ్యాన సునీత, మ్యాన పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మొదటి రోజు నామినేషన్ల స్వీకరణ షురూ

**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, నవంబర్ 27 :** తెలంగాణలో తొలివిడత గ్రామపంచాయతీ ఎన్నికలకు నామినేషన్ స్వీకరణ ప్రారంభమైన నేపథ్యంలో గురువారం మెట్ పల్లి మండలంలోని 23 గ్రామపంచాయతీలు ఉండగా మొదటి రోజున 8 సర్పంచ్ అభ్యర్థులు, 10 మంది వార్డ్ అభ్యర్థులుగా నామినేషన్లు వేసినట్లు ఎంపీడీఓ సురేష్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 29వ తేదీ వరకు నామినేషన్ స్వీకరణ గడువు ఉందని, ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గం వరకు నామినేషన్లు స్వీకరిస్తామని, పోటీచేసే అభ్యర్థులు సరైన పత్రాలతో పాటు కొత్త బ్యాంక్ ఖాతాను తీసి ఎలక్షన్ ఖర్చులు కొత్త ఖాతా ద్వారానే జరపాలని ఎంపిడివో సూచించారు.

# 3 విడతల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు

## -జడ్పీ సీఈఓ నరేందర్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 27 :** పెద్దపల్లి జిల్లాలో 3 విడతల్లో పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని జడ్పీ సీఈఓ నరేందర్ తెలిపారు.కలెక్టరేట్‌లో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్యతో కలిసి గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్పీ సీఈఓ నరేందర్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా పరిధిలో 263 గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు,263 ఉప సర్పంచ్,2432 వార్డు సభ్యుల ఎన్నిక 3 విడతల్లో నిర్వహిఇస్తామని తెలిపారు. మొదటి విడత డిసెంబర్ 11న 99 గ్రామాలు, 896 వార్డులకు,రెండవ విడత డిసెంబర్ 14న 73 గ్రామాలు,684 వార్డులకు, మూడవ విడత డిసెంబర్ 17న 91 గ్రామాలు,852 వార్డులకు ఎన్నికల జరుగుతాయని అన్నారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్,కౌంటింగ్ ఒకే రోజు జరుగుతాయని, ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల తర్వాత కౌంటింగ్ నిర్వహిస్తామని,కౌంటింగ్ ముగిసిన తర్వాత అదే రోజు వార్డు మెంబర్ల ద్వారా ఉప సర్పంచ్ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు.మొదటి విడత పంచాయతీలకు నోటిఫికేషన్ విడుదలైందని,రెండో విడత ఈనెల 30న,మూడో విడత డిసెంబర్ 3న నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు.నోటిఫికేషన్ విడుదల చేసిన రోజు నుంచి 3 రోజుల పాటు నామినేషన్లకు,తర్వాత రోజు నామినేషన్ల పరిశీలన,చెల్లుబాటైన నామినేషన్ల ప్రకటన ఉంటుందని,ఆతర్వాత జాబితాపై అప్పీల్స్ స్వీకరించి వాటిని పరిష్కరిస్తామని అన్నారు.నామినేషన్ల ఉపసంహరణ మొదటి విడత పంచాయతీలకు డిసెంబర్ 3,రెండో విడత డిసెంబర్ 6,మూడో విడత డిసెంబర్ 9మధ్యాహ్నం 3గంటల వరకు సమయం ఉంటుందని,అదే రోజున పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందన్నారు.5 వేల జనాభా కంటే ఎక్కువ ఉన్న గ్రామ పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ పోటీ చేసే అభ్యర్థులు రూ.2.50 లక్షలు,వార్డు మెంబర్ రూ.50వేలు,5 వేల కంటే తక్కువ జనాభా ఉన్న గ్రామాల్లో పోటీ చేసే సర్పంచ్ అభ్యర్థులు రూ.1.50 వేల లక్షలు,వార్డు మెంబర్ రూ.30 వేలు గరిష్టంగా ప్రచార ఖర్చు చేసే వీలు ఉందని ఆయన తెలిపారు. జనరల్ కేటగిరి సర్పంచ్ అభ్యర్థి రూ.2 వేలు,వార్డు మెంబర్ అభ్యర్థి రూ. 500లు,బీసీ ఎస్సీ ఎస్టీ రిజర్వ్ స్థానాలలో సర్పంచ్ అభ్యర్థి వెయ్యి రూపాయలు,వార్డ్ మెంబర్ అభ్యర్థి 250 రూపాయలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం జిల్లాలోని గ్రామ పంచాయతీలు,వార్డుల రిజర్వేషన్ ఖరారు చేసామని వివరించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ పదవి కోసం 3 ఎస్టి (మహిళలు1,జనరల్ 2), 54 ఎస్సీ (మహిళలు 24, జనరల్ 30), 69 బీసి (మహిళలు30, జనరల్ 39),134 ఓపెన్ క్యాటగిరి (మహిళలు65,జనరల్ 69) స్థానాలు రిజర్వేషన్ కేటాయించడం జరిగిందని అన్నారు.పెద్దపల్లి జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో మొత్తం 4లక్షల 4 వేల 181 మంది ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకుంటారని,274 పోలింగ్ లొకేషన్‌లలో 2432 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు జిల్లాలో 85 రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు,ఇతర పోలింగ్ అధికారులు కలిపి 3804 సిబ్బందిని నియమించామని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలలో గుర్తించిన 1099 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, పంచాయతీ ఎన్నికలు ముగిసే వరకు ఎంసిసి కోడ్ ఉంటుందని తెలిపారు. ఎన్నికల ప్రచార ఖర్చులను నమోదు చేసేందుకు ధరల లిస్టు సిద్ధం చేశామని అన్నారు. ఎన్నికల ప్రచారంలో వీడియోలు వినియోగించాలంటే ముందుగా ఎం.సి.ఎం.సి అనుమతి తీసుకోవాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు, జర్నలిస్టులు, వివిధ వర్గాల ప్రజలు తమ సంపూర్ణ సహకారం అందించాలని జడ్పీ సీఈఓ కోరారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### చెక్ డ్యాములు, బ్రిడ్జిలు కూలిపోవడం పై

# మాజీ మంత్రి హరీష్‌రావే బాధ్యత వహించాలి

**-గత ప్రభుత్వంలో అవినీతి కుంభకోణానికి పాల్పడ్డ హరీష్ పై విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు**

**-మంథనిలో మీడియా సమావేశంలో టిపిసిసి ఎన్నికల కమీషన్,కో ఆర్డినేషన్ కమీటి సభ్యుడు శశిభూషణ్ కాచే**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 27 :** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న మానేరు పై నాణ్యత లేకుండా నిర్మించిన చెక్ డ్యాములు కూలిపోవడం పై మాజీ నీటి పారుదల శాఖ మంత్రి హరీష్ రావే బాధ్యత వహించాలని మంథనిలో నిర్వహించిన మీడియా సమావేశంలో శశిభూషణ్ కాచే అన్నారు.ఓడేడు మానేరు పై దాదాపు రూ. 300 వందలు కోట్లతో నిర్మించిన చెక్ డ్యాములు, ఓడేడు మానేరు పై నిర్మించిన బ్రిడ్జి గాలివానకే కొట్టుకుపోయింది నిజం కాదా అని బీఆర్ఎస్ నాయకులను కాచే ప్రశ్నించారు. మీ ప్రభుత్వంలో మీరే నీటి పారుదల శాఖ మంత్రి గా ఉండి నిర్మించిన కాళేశ్వరం బ్యారేజీ, చెక్ డ్యాములు, బ్రిడ్జిలు నాసిరకం తో నిర్మించి, పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని హరీష్ రావు ను విమర్శించారు. అవినీతి కి పాల్పడి నాసరికంతో నిర్మించిన చెక్ డ్యాములపై విజిలెన్స్ అధికారులకు అలాగే రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డికి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు శంకర్, మంథని సురేష్, పర్షవేని మోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు తోటను పరామర్శించిన వినోద్‌రావు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 27 :** రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్యను వినోద్‌రావు గురువారం పరామర్శించారు.బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్యకు ఇటీవల భుజానికి నొప్పి రావటంతో హైదరాబాద్‌లో ఆపరేషన్ చేశారు. డిచార్జ్ చేసుకొని ఇంటికి వచ్చి రెస్ట్ తీసుకుంటున్నారు.ఈ విషయం తెలుసుకొని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం మాజీ ఎంపి వినోద్ రావు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, గూడూరి ప్రవీణ్,నాయకులు కుంబాల మల్లారెడ్డి,పర్శరాములు,రాజిరెడ్డి,ఎడ్ల



సందీప్‌లు గురువారం తన ఇంటికి వచ్చి పరామర్శించారు.

## జిల్లా స్థాయికి ఎంపికైన వంజరి సాయి సహస్ర



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 27 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఎల్లారెడ్డిపేట మండల స్థాయిలో నిర్వహించిన ఎల్టా ఎడ్యుక్వెస్ట్ ఒలంపియాడ్ మండల స్థాయి పోటీలలో ఎడ్యుక్వెస్ట్ విభాగంలో జెడ్ పి హెచ్ ఎస్. రాచర్ల గొల్లపల్లి 9వ తరగతి విద్యార్థిని వంజరి సాయి సహస్ర మండల స్థాయిలో ప్రథమ బహుమతి పొంది జిల్లా స్థాయికి ఎంపికైన సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీ గరుగుల స్వామి గౌడ్ అభినందించారు.ఉపాధ్యాయ బృందం సాయి సహస్రను సర్టిఫికెట్ అందజేసి అభినందనలు తెలిపారు.

## డిసిసి అధ్యక్షులు ఇనగాలను సన్మానించిన మహమ్మద్ రహమతుల్లా



**చురకలు ప్రతినిధి,హనుమకొండ నవంబర్ 27 :** వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హనుమకొండ డీసీసీ అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా గురువారం రోజున హనుమకొండలో యూత్ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రహమతుల్లా మర్యాద పూర్వకం గా కలిశారు. అనంతరం ఇనగాల వెంకట్రాంరెడ్డిని శాల్వతో ఘనంగా సన్మానించారు. పూలబొకతో శుభాకాంక్షలు తెలిపారు.

## హుజూరాబాద్ మండల టియో,ఎడ్యుక్వెస్ట్ విజేతలు వీరే



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్ నవంబర్ 27 :** హుజురాబాద్ మండల స్థాయిలో ఎల్టా ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరచారు. టియో రాత పరీక్ష,ఎడ్యుక్వెస్ట్ టాక్ పోటీల్లో జూనియర్లు, సీనియర్ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి హుజురాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విజేతలకు మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్ గురువారం ప్రశంస పత్రాలు అందజేశారు. పోటీలని ఎల్టా హుజురాబాద్ మండల కో ఆర్డినేటర్, ఆంగ్ల ఉపాధ్యాయుడు మచ్చ పవన్ నిర్వహించారు. టియో రాత పరీక్షల్లో జూనియర్ విభాగంలో నోముల అక్షర (8వ తరగతి), జెడ్పీహెచ్ఎస్ చెల్పూర్, సీనియర్ల విభాగంలో కె. అభినవ శ్రీ (10వ తరగతి), జెడ్పీహెచ్ఎస్ (బాయ్స్) హుజూరాబాద్ గెలుచుకున్నారు. ఎడ్యుక్వెస్ట్ టాక్ పోటీల్లో జూనియర్ విభాగంలో టి. చైత్రన్ (8వ తరగతి) ప్రభుత్వ ఉన్నత పాఠశాల, హుజూరాబాద్, సీనియర్ల విభాగంలో వి. వర్షిత (10వ తరగతి), జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, హుజూరాబాద్ గెలుచుకున్నారు. ఈ కార్యక్రమం లో జడ్పీ బాలుర కాంప్లెక్స్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి, 13 హై స్కూళ్లకు చెందిన ఇంగ్లీష్ ఉపాధ్యాయులు బండ రాజి రెడ్డి, బేతి తిరుపతి రెడ్డి, లావుద్య శ్రీనివాస్, గూల్ల సమ్మయ్య, టేకులమ్మ, శ్రీనివాస్, జగన్, శ్రీదేవి, శ్రీభవాని, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు

# నామినేషన్ వేసిన కాంగ్రెస్ అభ్యర్థి ఇల్లుటం వెంకటేష్

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 27 :** మంథని మండలంలోని పుట్టపాక గ్రామంలో గురువారం జరిగిన నామినేషన్ పర్వంలో ఇల్లుటం వెంకటేష్,శ్రీపాదరావు సౌజన్యంతో శ్రీధర్ బాబు ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐలి ప్రసాద్ సారథ్యంలో నామినేషన్ ఘనంగా దాఖలు చేశారు. మంథని మార్కెట్ చైర్మన్ కుడుదుల వెంకన్న అనుబంధంతో పుట్టపాక గ్రామంలో వీరందరూ ఆశీస్సులతో ముందుకెళ్తానని ప్రజలందరీ బాగోగులు చూస్తానని పుట్టపాక గ్రామంలోని ప్రజల ఆశీస్సులతో ఈ గ్రామ సర్పంచి గా అందరి మన్ననలు పొందుతూ సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ వారి సహకారంతో మాజీ సర్పంచ్



అయిలి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సేవా దృక్పథంతో నామినేషన్ దాఖలు చేసి పేద ప్రజల రుణం తీర్చుకోవడానికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని నన్ను మీరందరూ ఆశీర్వదించాలని మీ కోరిక మేరకే పుట్టపాక గ్రామంలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని నేను మీకు మాటిస్తున్నాను.తాత ముత్తాతల నుంచి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ శ్రీపాదరావుకు సేవ చేస్తూ శ్రీధర్ బాబు మన్ననలతో దేదీప్యమానంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి అనే నినాదాన్ని బలపరు చుకుంటూ కొనసాగించుకుంటూ తనకు తోచిన వంతు సహాయం చేసుకుంటూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి చేదోడు వాదోడుగా నిలిచి గతంలో ప్రతిపక్ష నాయకుడైన వైయస్ రాజశేఖర్ రెడ్డి అభినందనలతో సేవ చేసుకుంటూ ప్రతి ఒక్కరికి ఆధర అభిమానంగా నిలుస్తూ వారి సేవే పరమావధిగా ఉపయోగించుకుంటూ కాంగ్రెస్ పార్టీని అంటగాగుతూ ఈ గ్రామాన్ని ఎవరు చేయలేని విధంగా అభివృద్ధి చేసి చూపిస్తానని పుట్టపాక గ్రామంలోని ప్రజలకు నేను నా మన స్ఫూర్తిగా మాటిస్తున్నాను.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు సాట్లపల్లి సంతోష్,కన్నూరు రవి,ఐలి శ్రీనివాస్, కన్నూరి రాజబాబు,మంథని కొమురయ్య ,శీలం ప్రభాకర్, గ్రామ పంచాయతీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రామభద్ర స్వామి సాక్షిగా..

# చెక్ డ్యాం పై బీఆర్ఎస్ అబద్ధపు ప్రచారాలా?

**-కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్**

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, నవంబర్ 27 :** జమ్మికుంట మండలం తనుగుల-గుంపుల చెక్ డ్యాంపై విచారణ కొనసాగుతోందని, మరో నాలుగైదు రోజుల్లో నివేదికరాగానే బాధ్యులపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్స్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే విధంగా చెక్ డ్యామును ఎవరు ధ్వంసం చేసినట్లు విచారణలో తేలినా...కఠిన



చర్యలుంటాయని హెచ్చరించారు. రాష్ట్రంలో ఇసుక మాఫియాకు ప్రధాన కారణం బిఆర్ఎస్ పార్టీ నాయకులని, చెక్ డ్యాం పేల్చితే దాని ఆనవాళ్లు చుట్టుపక్కల పరిసరాల్లో ఉంటాయని కానీ అక్కడ ఇవేవి కనిపించడం లేదన్నారు.కాంక్రీట్‌కు,గుండు రాయికి తేడా తెలియని విధంగా కౌశిక్ రెడ్డి మాట్లాడడం విడ్డూరంగా ఉందని, డ్యామ్ కుంగిన ప్రదేశం నుండి దూరంగా ఉన్న బండ రాళ్ళలో జిలెటిన్ స్టిక్స్ ఉన్నాయన్నారు.కమీషన్లకు కక్కుర్తి పడి నాణ్యత లేకుండా నిర్మాణాలు చేపట్టడం ద్వారానే అది కూలిపోయిందని,2022లో కూడా చెక్ డ్యాం కుంగిందని ఇక్కడి రైతులే చెప్తున్నారని వివరించారు.విలాసాగర్,తనుగుల, మల్లారెడ్డిపల్లి,పెద్దపల్లి జిల్లాలోని నాలుగు చెక్ డ్యాంములు ఆనాడు కూలిపోయాయని తెలిపారు.

**కౌశిక్ మాటలు నమ్మేస్తారా.. ?**

ఐదేళ్లపాటు నీటిపారుదల శాఖ మంత్రిగా చేసిన తన్నీరు హరీష్ రావు కౌశిక్ రెడ్డి మాయలో పడ్డారని కాంగ్రెస్ నేత ప్రణవ్ అన్నారు.గుంపుల రామభద్ర స్వామి సాక్షిగా బీఆర్ఎస్ పార్టీ అబద్ధపు ప్రచారాలు చేస్తుందని మండిపడ్డారు. మరోవైపు కౌశిక్‌రెడ్డి బోగస్ ప్రచారాలు చేస్తాడని,అబద్ధాలు చెప్పడంలో బీఆర్ఎస్ పార్టీకి ఆస్కార్ అవార్డు ఇవ్వచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి, జమ్మికుంట పట్టణ,మండల అధ్యక్షులు రమేష్,పరశురామ్,మహిళా అధ్యక్షురాళ్ళు రేణుక,స్వప్న,సీనియర్ నాయకులు గుడెపు సారంగ పాణి,అరుకాల వీరేశలింగం, పొనగంటి మల్లయ్య, దేశిని కోటి, సదానందం, శివ, సలీం, శ్రీను, రామస్వామి మాజీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల తొలి విడత నోటిఫికేషన్లు జారీ

**-నామినేషన్ల స్వీకరణ ప్రారంభం**

**-నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 27 :** గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ను అనుసరిస్తూ కరీంనగర్ జిల్లాలో తొలి విడత సర్పంచ్, వార్డు స్థానాలకు రిటర్నింగ్ అధికారులు గురువారం నోటిఫికేషన్లు జారీ చేశారు.తొలి విడతలో కరీంనగర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని గంగాధర, రామడుగు, చొప్పదండి, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలాల్లోని 92 సర్పంచ్, 866 వార్డు మెంబర్ల స్థానాలకు గురువారం నోటిఫికేషన్ విడుదల చేసి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో రామడుగు మండలం వెదిర గ్రామ పంచాయతీ కార్యాలయంలో వెదిర, వెలిచాల గ్రామాల పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు.నామినేషన్ స్వీకరణ కేంద్రంలో సదుపాయాలు పరిశీలించారు. నామినేషన్ పత్రాల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై అతికించిన నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్



దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. కలెక్టర్ వెంట రామడుగు తహసిల్దార్ రాజేశ్వరి, ప్రత్యేక అధికారి అనిల్ ప్రకాష్, స్థానిక అధికారులు ఉన్నారు.

## ఇన్సూరెన్స్ డబ్బులు అందజేత



**చురకలు విలేఖరి వీణవంక నవంబర్ 27 :** వీణవంక మండల కేంద్రానికి సంబంధించిన గులాం రిజ్వాన్ 108 హెర్స్ అంబులెన్స్ లో పైలెట్ డ్రైవర్గా పనిచేస్తు రెండు సంవత్సరాల క్రితం గుండె పోటుతో మరణించారు.వారి కుటుంబసభ్యులకు వెంటనే 108 సంస్థ వారి కుటుంబానికి 5 లక్షల రూపాయల ఇన్స్యూరెన్ అందజేశారు. అలగే గురువారం హైదరాబాద్లోని సంస్థ కార్యాలయంలో వారి కుటుంబసభ్యులకు108 తెలంగాణ రాష్ట్ర హెడ్ సుధాకర్, హెచ్‌ఆర్ హెడ్ కిరణ్ కిశోర్ లు గులామ్ రిజ్వాన్ కి సంబంధించిన 3,37,254 రూ. పిఎఫ్ పెన్షన్ 1500 రూ.. వారి కుటుంబసభ్యులకు అందజేశారు.కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మేనేజర్ జనార్ధన్,కరీంనగర్ జిల్లా ఆపరేషనల్ మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్ పాల్గొన్నారు.

## స్మశాన వాటికకు భూమి కేటాయింపు



**చురకలు విలేఖరి,పెగడపల్లి నవంబర్ 27 :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని వెంగలాయి పేట గ్రామంలో స్మశాన వాటిక నిర్మాణం కొరకు భూమిని కేటాయించినట్లు పెగడపల్లి మండల తహసిల్దార్ ఆనంద్ కుమార్ గురువారం తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,రెవిన్యూ డివిజినల్ అధికారి జగిత్యాల ఆదేశాల మేరకు వెంగళాయి పేట గ్రామస్థులకు పెగడపల్లి గ్రామ శివారులో గల ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 47 లో విస్తీర్ణం : 0.20 ఎకరాల భూమి వైంకుంటధామముకు కేటాయించినట్లు పెగడపల్లి మండల తహసిల్దార్ తెలిపారు.

## రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి ముందస్తు అరెస్టు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 27 :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడికి రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పలువురు హైదరాబాద్ వెళుతున్నారని సమాచారం తెలుసుకున్న ఎల్లారెడ్డిపేట పోలీసులు గురువారము తెల్లవారుజామున తన ఇంటి వద్ద ముందస్తు అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు.జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎల్లారెడ్డిపేట సింగల్ విండో ప్రెసిడెంట్ గుండారం కృష్ణారెడ్డిని ఎస్సై రాహుల్ రెడ్డి ఆదేశాల మేరకు ఏఎస్ఐ పాషా ముందస్తు అరెస్టు చేసి అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించారు.అనంతరం వ్యక్తిగత పూచికత్తుపై వదిలి పెట్టారు.

## అడిషనల్ ఇంచార్జి నాగిశెట్టి రంజిత్ కుమార్‌ను సన్మానించిన చైర్మన్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 27 :** సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సర్వీసెస్ నేషనల్ అడిషనల్ ఇంచార్జి నాగిశెట్టి రంజిత్ కుమార్‌ను గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు లాల్ మొహమ్మద్ కలిసి శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెసిడెంట్ అనుముల శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఏషియన్ పెయింట్స్ ఎక్స్‌పీరియన్షియల్ స్టోర్లు ప్రారంభం

- ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో 28 కొత్త స్టోర్లు
- పెయింట్ షాప్ నుంచి పూర్తి డెకర్ వరకు
- న్యూ కలర్ ఐడియాస్, కలర్ క్యూబ్ స్టోర్‌లు
- ఇంటి యజమానులకు పెయింట్స్, టెక్చర్స్, వాల్‌పేపర్ల టచ్-అండ్-ఫీల్ స్పేస్




**చురకలు విలేకరి,కరీంనగర్, నవంబర్ 27 :** ఇంటికి అందం మనం వేసే రంగులే,ఆ రంగులు మన అభిరుచి, వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తాయి. ఆ అభిరుచులను మరింత దగ్గరగా అర్థం చేసుకోవడానికి,తమ కలల ఇంటిని స్పష్టంగా ఊహించుకునేందుకు ఏషియన్ పెయింట్స్ ఇప్పుడు ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణల్లో డిజైన్ ఆధారిత ఎక్స్‌పీరియన్షియల్ స్టోర్లతో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది.ఈ రెండు రాష్ట్రాలలో ఐదు కలర్ ఐడియాస్ షోరూమ్లు,23 కలర్ క్యూబ్ షాప్-ఇన్-షాప్ కాన్సెప్టులతో మొత్తం 28 నూతన ఎక్స్‌పీరియన్షియల్ స్టోర్లను ప్రారంభించింది.ఇంటి అలంకరణ, పెయింటింగ్ అవసరాలన్ని ఒకేచోట అందించేందుకు ఇవి రూపొందించ బడ్డాయి.ఈ సందర్భంగా ఏషియన్ పెయింట్స్ ఎండీ,సీఈఓ అమిత్ సింగిల్ మాట్లాడుతూ ఇది ఈ ప్రాంతంలో పెయింట్ & డెకర్ బ్రాండ్ ఏర్పాటు చేసిన అతి పెద్ద రిటైల్ నెట్‌వర్క్‌గా నిలుస్తోందన్నారు. వినియోగదారులకు ప్రపంచ స్థాయి డెకర్ అనుభవాలను మరింత చేరువ చేయాలన్న ఏషియన్ పెయింట్స్ లక్ష్యాన్ని మరోసారి రుజువు చేస్తోందన్నారు.ఈ విస్తరణతో ఆంధ్ర ప్రదేశ్,తెలంగాణల్లో మొదటిసారి గా ఆర్గనైజ్డ్, డిజైన్ డెకర్ స్టోర్లను అందిస్తున్న బ్రాండ్‌గా నిలిచిందన్నారు. ఇంటి యజమానులు, ప్రొఫెషనల్ పెయింటర్లు ఇద్దరికీ రంగులు, టెక్చ్సర్లు, వాల్‌పేపర్లు, ఉడ్ ఫినిష్ వంటి వాటిని ప్రత్యక్షంగా చూసి ఎంపిక చేసుకునే అవకాశం లభిస్తోందన్నారు. ఈ స్టోర్లలో ప్రీమియం, లగ్జరీ పెయింట్ ఫినిష్‌లు, డిజైనర్ వాల్‌పేపర్లు, టెక్చ్సర్డ్ వాల్స్, హై-డిమాండ్ ఉడ్ ఫినిష్‌లు అన్నీ టచ్-అండ్-ఫీల్ అనుభవంతో ప్రదర్శించనున్నామని తెలిపారు. హైదరాబాద్‌లో ఇప్పటికే 44 స్టోర్లు ఉన్నాయన్నారు.తాజా విస్తరణలో తెలంగాణలోని సిద్దిపేట,బోధన్, భైంసా, అల్వాల్ ప్రాంతాలు,ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు,తణుకు,మార్టూరు,వైజాగ్, విజయనగరం ప్రాంతాలకు స్టోర్లు వచ్చాయన్నారు.దీంతో ప్రజలు ప్రీమియం డెకర్ సొల్యూషన్ల కోసం ఇతర జిల్లాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు.స్థానిక అభిరుచులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కోసం ట్రాక్టర్ ఎమల్షన్, ఏస్ ఎమల్షన్‌ల స్పెషల్ ఎడిషన్ రీజినల్ ప్యాక్స్‌ను కూడా ప్రవేశపెట్టామన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న ప్రత్యేకమైన ఆలయాలు, కోటలు, ఆధునిక శిల్పకళా నైపుణ్యాన్ని ప్రతిబింబించే శైలిలో రూపొందించిన కలర్ ఐడియాస్ షోరూమ్లు,పూర్తి స్థాయి డెకర్ అనుభవ కేంద్రాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఇక్కడ ఉన్న కన్సల్టేషన్ లాంజ్‌లలో ట్రెయిన్డ్ కలర్ నిపుణులు కస్టమర్లకు వారి గదులను 3డీలో విజువలైజ్ చేసి చూపుతారన్నారు.ఇక్కడ కస్టమర్లు మూడు వేలకు పైగా పెయింట్ షేడ్స్, డిజైనర్ టెక్చ్సర్లు,వాల్‌పేపర్లు (సబ్యసాచీ ప్రత్యేక కలెక్షన్‌తో సహా) పరిశీలించ వచ్చన్నారు.ఈ స్టోర్లలో గుడ్‌ఎర్త్ వాల్‌పేపర్లు,అగ్రశ్రేణి ఆర్కిటెక్టులు, ఇంటీరియర్ డిజైనర్లు రూపొందించిన డిజైనర్ టెక్చ్సర్లు ప్రదర్శనలో ఉన్నాయ న్నారు.వినియోగదారులకు విస్తృతమైన డిజైన్ ఎంపికలను అందిస్తున్నామని పేర్కొన్నారు.కలర్ క్యూబ్ స్టోర్లు ఏషియన్ పెయింట్స్ డెకర్ సొల్యూషన్ లను వినియోగదారులకు మరింత చేరువ చేయడానికి, విస్తృత మార్కెట్లలో అందుబాటులో ఉంచడానికి రూపొందిం చిన ప్రత్యేక రిటైల్ కాన్సెప్ట్ అన్నారు. సాధారణంగా 100 నుంచి 150 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇప్పటికే ఉన్న డీలర్ షాపుల లోపల ఏర్పాటు చేసే ఈ స్టోర్లు, ఉపయోగాన్ని అధికం చేయడానికి,దృశ్య రూపంలో ఆకర్షణీ యంగా ఉండేలా ఎల్-ఆకారం లేదా సింగిల్-వాల్ డిస్ప్లే రూపంలో రూపొందిస్తారన్నారు.ఈ స్టోర్లలో వివిధ పెయింట్ ఫినిష్‌లు,టెక్చ్సర్లు, వాల్‌పేపర్లు వివిధ బడ్జెట్‌లకు సరిపడ ఎంపికలు అందుబాటులో ఉంటాయ న్నారు.వినియోగదారులకు టచ్-అండ్-ఫీల్ అనుభవంతో కూడిన ఆకర్షణీయ మైన అనుభవాన్ని ఇవి అందిస్తాయని తెలిపారు.కలర్ క్యూబ్ స్టోర్లు, ఏషియన్ పెయింట్స్ ఆసియాన్ కలర్ ఆలోచనలు ,ఏషియన్ పెయింట్స్ బ్యూటిఫుల్ హోమ్స్ పెయింటింగ్ సర్వీసెస్‌ను ప్రధానంగా ప్రోత్సహిస్తాయన్నారు.దీని ద్వారా ట్రెయిన్డ్ పెయింటర్ల ద్వారా ప్రొఫెషనల్ వర్క్,గ్యారంటీడ్ టైమ్‌లైన్స్ తో అందించబడుతుందన్నారు.ఈ కాన్సెప్ట్ ప్రీమియం ఉత్పత్తులు, సేవలను విస్తృత రిటైల్ నెట్వర్క్‌లో వినియోగదా రులకు మరింత చేరువ చేస్తూ..తమ ఇళ్ల కోసం సమగ్ర నిర్ణయాలు తీసుకునే లా చేస్తుందన్నారు.ఈ అనుభవ కేంద్రాల ద్వారా ఏషియన్ పెయింట్స్ స్థానిక డీలర్లు, కాంట్రాక్టర్లు, కళాకారుల నైపుణ్యాన్ని పెంపొందిస్తోందన్నారు. వీరికి అధునాతన పరికరాలు అందిం చడం పని నాణ్యతను మరింత మెరుగు పరచడం చేస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు రంగులు, టెక్చ్సర్లు, ఆత్మీయతతో నిండిన ప్రత్యేకమైన డిజైన్ భాష ఉందన్నారు.ఈ మార్కెట్‌ల్లో అనుభవాత్మక స్టోర్లను పరిచయం చేయడం గర్వంగా ఉందని తెలిపారు .మా ప్రీమియం ఉత్పత్తులు, నిపుణుల డెకర్ సేవలను వినియోగ దారులు నేరుగా అనుభవించేలా చేయడమే మా లక్ష్యమన్నారు. వినియోగదారులు తమ ఇళ్లను ఊహించడానికి,తమ ప్రత్యేకతను ప్రతిబింబించేలా చూడటానికి ఈ కేంద్రాలు సహాయపడతాయని తెలిపారు.డిజైన్,టెక్నాలజీ,వ్యక్తిగత కన్సల్టేషన్‌లను ఒకే వేదిక పైకి తెచ్చి, ఇంటి యజమానులు తమ నివాస ప్రదేశాలను ఎలా ఊహించాలి అనే విషయంలో కొత్త ప్రమాణాన్ని నెలకొల్పుతున్నామని పేర్కొన్నారు. ఈ స్టోర్ కాన్సెప్ట్‌లు ప్రీమియం ఫినిష్‌లపై మరింత ఆసక్తిని రేకెత్తించనున్నాయ న్నారు.మెట్రో నగరాలకతీతంగా టెక్చ్సర్లు, వాల్‌పేపర్ల వినియోగం పెరుగుతోందన్నారు.కలర్ ఐడియాస్, కలర్ క్యూబ్ స్టోర్లు వినియోగదారులకు ఏషియన్ పెయింట్స్ నిపుణుల సేవలను అనేక టచ్‌పాయింట్‌ల ద్వారా అందిస్తూ ,ప్రీమియం ఫినిష్‌లపై అవగాహన పెంపొందించడానికి దోహదపడుతు న్నామని తెలిపారు.

# బిజెపి స్థానిక సంస్థల సన్నాహక సమావేశం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 27 :**

భారతీయ జనతా పార్టీ ఎల్లారెడ్డిపేట మండల శాఖ అధ్యక్షులు రేపాక రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల సన్నాహ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి గారు రావడం జరిగింది వారు మాట్లాడుతూ మెజారిటీ గ్రామపంచాయతీ సర్పంచులు వార్డు సభ్యులు బిజెపి అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అదేవిధంగా ప్రస్తుతం జరుగుతున్న ఈ ఎలక్షన్ కేవలం కేంద్ర ప్రభుత్వ 14th 15th నిధుల కోసమేనని అవి కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని ప్రజలకు వివరించాలని అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్తూ గెలుపు లక్ష్యంగా పనిచేయాలని వారు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. బిఆర్ఎస్ 10 సంవత్సరాలు పరిపాలనలో అవినీతి రాజ్యమేలింది. కాంగ్రెస్ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని.టిఆర్ఎస్ కాంగ్రెస్ అవినీతిని మోసపరిచిత హామీలను ప్రజలకు వివరించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు దాసరి గణేష్.నంది నరేష్. జిల్లా కౌన్సిల్ మెంబర్ చందుపట్ల లక్ష్మారెడ్డి మండల ఉపాధ్యక్షులు బాలా గౌడ్ పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## దుకాణదారులు లైసెన్సులు రెన్యువల్ చేసుకోవాలి



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, నవంబర్ 27 :** దుకాణదారులు తమ వ్యాపార లైసెన్సులు రెన్యువల్ చేసుకోవాలని మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ సూచించారు. గురువారం కమిషనర్ ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు, సిబ్బంది వ్యాపార లైసెన్సుల రెన్యువల్పి దుకాణదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు వ్యాపార లైసెన్సులను దుకాణదారులు తమ ఫోన్ ద్వారానే రెన్యువల్ చేసుకోవచ్చని అవగాహనా కల్పించారు. వ్యాపార లైసెన్సులు కల్గి ఉన్న దుకాణదారులు గడువులోగా లైసెన్సులను రెన్యువల్ చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, ముజీబ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలి



**చురకలు విలేకరి, జగిత్యాల,నవంబర్ 27 :** ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలని కోరుతూ టిఎస్ యుటిఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు తిరుకోనెల శ్యామ్ సుందర్, ప్రధాన కార్యదర్శి అంబటి భూమేశ్వర్లు గురువారం నిజామాబాద్ ఎంపి అర్వింద్ కు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు వచ్చి రెండు నెలలు గడుస్తున్నా తీర్పుపై సమీక్షకు కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకోలేదని, ఉపాధ్యాయుల ఉద్యోగాలకు రక్షణ కల్పిస్తామని భరోసా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈవిషయమై మానవహక్కుల అభివృద్ధి మంత్రిత్వ శాఖతో మాట్లాడుతానని ఎంపి ఆర్వింద్ హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి స్వర్ణలత, మెట్పల్లి మండల అధ్యక్షుడు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం గీతాలాపన



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 27 :** జగిత్యాల పట్టణంలోని గీతా విద్యాలయంలో గురువారం భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో సామూహిక వందేమాతరం గీతాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భారత్ సురక్ష సమితి నాయకులు, విద్యార్థులతో కలసి వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసిఎస్ రాజు, ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం, కార్యదర్శి సింగం గంగాధర్, ఉపాధ్యక్షుడు వేముల పోచమల్లు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి, సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్, నరేందుల శ్రీనివాస్, గాదాసు భూమన్న, కొత్తకొండ బాలన్న, తునికి అంజన్న, వీరన్న, బొందుకూరి శ్రీనివాస్, గీత విద్యాలయం ప్రధానోపాధ్యాయులు శివకుమార్, ఉపాధ్యాయ బృందం, అశోక్ రావు, వద్దినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

**-అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలను పాటించాలి**
**-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**చురకలు విలేకరి, కోరుట్ల, నవంబర్ 27:** సర్పంచ్ ఎన్నికల మొదటి విడత నామినేషన్ ప్రక్రియ సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. మొదటి విడతలో భాగంగా ఎన్నికలు నిర్వహించే గ్రామ పంచాయతీలు, వార్డులకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైందని, నామినేషన్ ప్రక్రియకు అనుగుణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లను చేశామని ఎస్పీ పేర్కొన్నారు. కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐలాపూర్, పైడిమడుగు గ్రామాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ ప్రక్రియను డిఎస్పి రాములుతో కలిసి పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిధి నిబంధన ఉంటుందని, నామినేషన్ సెంటర్ వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నామినేషన్ల దాఖల సందర్భంలో అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాలన్నారు. అభ్యర్థులు అనుమతి పొందిన వాహనాలను మాత్రమే వినియోగించాలని, ఊరేగింపు కార్యక్రమాలు ఎన్నికల నిబంధనలకు లోబడి నిర్వహించాలని, కుల, మత, ప్రాంత, వర్గ విభేదాలు రెచ్చగొట్టే విధంగా ఎవరూ మాట్లాడవద్దన్నారు. వాహనాలకు లౌడ్ స్పీకర్లు వినియోగించాలంటే సంబంధిత అధికారుల నుండి అనుమతి తప్పనిసరిగా పొందాలని, వాహనాలపై రిటర్నింగ్ అధికారి జారీ చేసిన పర్మిట్ ఒరిజినల్ కాపీతో పాటు వాహనం నంబర్, అభ్యర్థి పేరు ప్రదర్శించాలని, నామినేషన్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు తీసుకెళ్లడానికి అనుమతి లేదని, నామినేషన్ సమర్పించడానికి ఊరేగింపుతో వచ్చే అభ్యర్థి తన అనుచరులు, మద్దతుదారులు రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి 100 మీటర్ల పరిధి వరకు మాత్రమే అనుమతిస్తా మన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోకి ప్రవేశం ఎన్నికల నిబంధనల ప్రకారం అభ్యర్థి మరియు మరో ఇద్దరికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి డీఎస్పీ రాములు, కోరుట్ల సీఐ సురేష్, ఎస్ఐలు చిరంజీవి, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.



# ప్రారంభమైన నామినేషన్ల పర్వం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 27 :** కమాన్‌పూర్ మండలం లో గురువారం నామినేషన్ల పర్వం ప్రారంభమైంది.మండలంలోని 9 గ్రామపంచాయతీలో వివిధ పార్టీల అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు. ఇందులో మొదటి రోజు షీలారపు మల్లయ్య (గొల్లపల్లి) తాటికొండ లక్ష్మి (సిద్ది పల్లె) ఇరుగు రాళ్ల సోనీ (పెంచికలపేట) పల్లె మాధవి (పెంచికలపేట) బర్ల మల్లేశ్వరి (జూలపల్లి) వైనాల అనిత (జూలపల్లి )మచ్చగిరి రాము (కమాన్‌పూర్) ఇరుగు రాళ్ల ఈశ్వరమ్మ (పెంచికలపేట) పొన్నం నవీన్ కుమార్ (కమాన్ పూర్) బోనాల వెంకటస్వామి (కమాన్ పూర్) నల్లవెల్లి శంకర్ ( కమాన్‌పూర్) పొట్ల సతీష్(నాగారం) పొట్ల సుమలత (నాగారం) ఆకుల గట్టయ్య (గుండారం) పోల్ దాసరి వనిత(జూలపల్లి) పోల్ దాసరి లక్ష్మి (జూలపల్లి) తదితరులు నామినేషన్లను దాఖలు చేశారు.దీనికి గాను కమాన్ పూర్ క్లస్టర్‌కి ఓర్సు రాయలింగు,రిటర్నింగ్ అధికారిగా,కే శ్రీనివాస్ ఏఆర్ఓగా,జూలపల్లి క్లస్టర్ కి రాఘవేంద్ర చారి ఆర్వోగా భరత్ రెడ్డి ఏ ఆర్ ఓ అలాగే గుండారం క్లస్టర్‌కి మహమూద్ పాష ఆర్వోగా,పోచయ్య ఏ ఆర్ఓగా అలాగే ఎస్ రాజ్ కుమార్ ఆర్ వోగా శ్రీకాంత్ ఏఆర్ఓగా నియమితు లయ్యారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమాన్‌పూర్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అలాగే పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. ఎంపీ ఓ సౌమ్య నామినేషన్ల పర్వాన్ని పరిశీలించారు. గ్రామ కార్యదర్శులు అలవాల మారుతి, రామ్మోహన్, అంబటి శంకర్, సూది రెడ్డి ప్రవళిక, బచ్చల ప్రసాద్,జంజర్ల అమల, అమీనా భాను,ఝాన్సీ,హెల్ప్ డెస్క్‌లో పనిచేశారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహిద్దాం

**-జిల్లా ఎస్పీ.మహేష్ బి.గీతే**
**-ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలి**
**-ఎన్నికల వేళ సోషల్ మీడియా పై నిఘా కఠినతరం చేయాలి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 27 :** జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో పంచాయితీ ఎన్నికలకు సంబంధించి సమీక్షా సమావేశం నిర్వహించి, ఎన్నికలను శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో,అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహిద్దామని జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే తెలిపారు.ఈసందర్భంగా ఎస్పి గారు మాట్లాడుతూ...జిల్లాలో గ్రామ పంచాయితీ ఎన్నికలు మూడు విడుతాలలో జరిగే ఎన్నికలు పూర్తి స్థాయి పటిష్ట భద్రత ఏర్పాట్లతో ప్రశాంత వాతవరణంలో నిర్వహిద్దామని ,ఎన్నికల నిర్వహణలో ఇప్పటికే అనుభవం ఉన్న అధికారులు,సిబ్బంది నూతనంగా డిప్లాయ్ అయిన సిబ్బందికి మార్గదర్శనం చేస్తూ సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వ్యవహరించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తూ ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేస్తూ అక్రమ మద్యం,నగదు, ఉచితాల పంపిణీపై నిఘా ఉంచుతూ,ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు,డైనమిక్ చెక్ పోస్ట్ లు పెట్టి తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.నామినేషన్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందో బస్తు ఏర్పాటు చేసి,ఎలాంటి అవాంఛనీ య పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని,జిల్లాలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచుతూ అధికారులు తరచూ పర్యటి స్తూ పరిస్థితులను నియంత్రణలో ఉంచా లని తెలిపారు.ఎన్నికల అనంతరం నిర్వ హించే విజయోత్సవ ర్యాలీలపై కూడా ప్రత్యేక నిఘా ఉంచి,ప్రజా శాంతి భద్రతలకు భంగం కలగకుండా జాగ్రత్త లు తీసుకోవాలని ఆదేశించారు.ఎన్నికల సందర్భంగా గతంలో ఎన్నికల సమ యంలో నేరాలకు పాల్పడిన నేరస్థులతో పాటు, ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడేవారు, రౌడి షీటర్స్ పై,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై నిఘా ఉంచి,అవసరం అయితే బైండోవర్ చేయాలని ఆదేశించారు.

**సోషల్ మీడియాపై నిఘా మరింత కఠినతరం.**

గ్రామపంచాయితీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో సోషల్ మీడియా పై నిఘా కఠినతరం చేసి విద్వేషాలు రేచ్చగోట్టేల,ప్రజలను తప్పుదోవ పట్టించేలా వచ్చే ప్రకటనలు పోస్ట్ చేసిన,షేర్ చేసిన వారితో పాటుగా గ్రూప్ అడ్మిన్‌లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఈసమావేశంలో సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి,ఇన్స్పెక్టర్లు మొగిలి ,శ్రీనివాస్,వీరప్రసాద్,శ్రీనివాస్, వెంకటేశ్వర్లు ,రవి,నాగేశ్వరరావు , సిబ్బంది పాల్గొన్నారు

# ఉత్సాహంగా దివ్యాంగుల ఆటల పోటీలు



**-పోటీలను ప్రారంభించిన కలెక్టర్**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 27 :** మహిళలు, పిల్లలు, వికలాంగులు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగుల జిల్లా స్థాయి ఆటల పోటీలు కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టేడియంలో ఘనంగా జరిగాయి.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఈ కార్యక్రమానికి హాజరై పలు ఆటల పోటీలను ప్రారంభించారు. గెలుపొందిన వారికి మెడల్స్ అందజేశారు.చెస్, క్యారం, రన్నింగ్, షార్ట్ పుట్, జావలిన్ త్రో వంటి పోటీల్లో విభాగాల వారీగా అంధులు, బధిరులు, శారీరక, మానసిక దివ్యాంగులు తమ ప్రతిభను చాటారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల మానసిక వికాసానికి ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదం చేస్తాయని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి ఎం సరస్వతి మాట్లాడుతూ వచ్చేనెల మూడవ తేదీన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని ఈ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలను త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా తరఫున పంపించడం జరుగుతుందని తెలిపారు. బాల్య వివాహ్ ముక్త్ భారత్ పోస్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడ శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, లయన్స్ క్లబ్ ప్రతినిధి శివ కాంత్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు పెండ్యాల కేశవరెడ్డి, వివిధ సంఘాల ప్రతినిధులు వెన్నం శ్రీనివాస్, మొగిలి లక్ష్మణ్, కె. నర్సయ్య, వై. సురేష్, రాజశేఖర్ రెడ్డి, ప్రభుత్వ అంధుల, బధిరుల, మానసిక పాఠశాలల చిన్నారులు పాల్గొన్నారు.

# జిల్లాకు చేరుకున్న సాధారణ, వ్యయ పరిశీలకులు

**-రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పీఆర్ అతిథి గృహంలో అందుబాటులో అధికారులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 27 :** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సాధారణ, వ్యయ పరిశీలకులు పీ రవి కుమార్, కే రాజ్ కుమార్ గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను మర్యాద పూర్వకం గా కలిశారు.ఈ అధికారులు జిల్లా కేంద్రంలోని పంచాయతీ రాజ్ అతిథి గృహంలో అందుబాటులో ఉంటారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఏమైనా ఫిర్యాదులు చేయాలనుకునే వారు వారిని సంప్రదించవచ్చు.